

సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో మంగళగౌరీదేవి అలంకారంలో అమ్మవారు



రాజరాజేశ్వరీదేవిగా మహంకాళి అమ్మవారు..



రాజరాజేశ్వరి అలంకరణలో దండు మారమ్మ అమ్మవారు..



భవానీదేవిగా రాజరాజేశ్వరీదేవి అమ్మవారు..



గజలక్ష్మీదేవి అలంకరణలో శ్రీకట్టమైసమ్మ అమ్మవారు..

భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల వద్ద పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు.

– సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ బృందం



అన్నదానంలో వెల్లాల రామ్మోహన్..



సనత్‌నగర్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పూజలు..



ప్రకాశ్‌నగర్ భూలక్ష్మీ అమ్మవారికి పూజలు..



మంజీరీ నర్సింగ్ హోమ్ వద్ద ..



బేగంపేట కట్టమైసమ్మకు ఎమ్మెల్యే మాధవరం , రాగిడి లక్ష్మారెడ్డి..



ఎల్లమ్మ ఆలయంలో వేణుగాన సంగీత లహరి



మేడిబావి కనకదుర్గ ఆలయంలో కుంకుమార్చన



లాలాపేట సత్యానగర్‌లో ..



తార్నాక చింతల్‌బస్తీలో విగ్రహ దాత లక్ష్మణ్‌కు సన్మానం



మహాలక్ష్మి రూపంలో అమ్మవారికి పూజలు..



బన్సీలాల్‌పేట్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద పూజల్లో ఎమ్మెల్యే తలసాని

కొనసాగుతున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



కల్యాణోత్సవం జరిపిస్తున్న పండితులు



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ హేమ

చిలకలగూడ : సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయ ప్రాంగణంలో పద్మావతి, గోదా సమేత ప్రసన్న వేంకన్నస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి, మేళతాళాలు, భాజభజంత్రీలు, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. బుధవారం స్వామివారు సింహ వాహన అలంకరణలో దర్శనమిస్తారని ఆలయ ఈఓ రాజేశ్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్‌చైర్మన్ వేణుగోపాలరావు తెలిపారు. అనంతరం అన్నదానంచేపట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, ఆత్మారామసూర్య సుబ్రహ్మణ్యం, శివశంకరన్, నారాయణన్, సుజయ్‌ప్రకాశ్, షణ్ముఖరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు కరాటే రాజు తదితరులు పాల్గొన్నారు.

మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూంలు కేటాయించాలి



ప్రజా భవన్‌లో వినతిపత్రం అందించిన డీబీఎఫ్ ర్యాక్ పిక్కర్స్ అసోసియేషన్

అడ్డగుట్ట: మూసీనది సుందరీకరణలో గూడు కోల్పోతున్న ర్యాక్ పిక్కర్స్ నిర్వాసితులకు డబుల్ బెడ్రూంలు కేటాయించాలని ఇవ్వాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యురాలు పులి కల్పన కోరారు. ఈ మేరకు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ బాధితులతో కలిసి ప్రజా భవన్‌లో మంగళవారం వినతిప్రతం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 ఏండ్లుగా మూసీ వద్ద జీవిస్తున్న పేదల గుడిసెలకు ప్రభుత్వం రెడ్ మార్క్స్ పెట్టడంతో వారు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇక్కడి ర్యాక్ పిక్కర్స్‌కు గతంలో నందనవనంలో జేఎస్ఎంఆర్ కింద కేటాయించిన ఇండ్లకు రూ. 70 వేలు డిపాజిట్ చేయకపోవడంతో ర్యాక్ పిక్కర్స్ పేరుతో దళారులు ఇండ్లను పొందారన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం ర్యాక్ పిక్కర్స్‌కు కేటాయించిన ఇండ్లను అమ్ముకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అందించిన వారిలో డీబీఎఫ్ ర్యాక్ పక్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, రవి పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్‌కు ఎమ్మెల్యే పరామర్శ

సనత్‌నగర్: కూకట్‌పల్లిలోని ఇందూ విల్లాస్‌లో సీనియర్ సినీనటుడు రాజేంద్రప్రసాద్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



రేపు బతుకమ్మ వేడుకలు

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్ పార్కు ఎదుట ఈ నెల 9 న సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు పద్మారావునగర్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 7 గంటలకు నిర్వహించే వేడుకలకు స్థానిక కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, పద్మారావునగర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎస్వీఐటీలో ఇరువర్గాల మధ్య వివాదం

రాంగోపాల్‌పేట్: ప్యాట్నీ సెంటర్ మహబూబ్ కళాశాల ఆవరణలోని ఎస్వీఐటీలో రెండు వర్గాల మధ్య వివాదంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎస్వీఐటీ కళాశాల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న వెంకట నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేవీకే రావు నిర్వహణ బాధ్యతలతో పాటు కళాశాలను ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి లోగా ఖాళీ చేసి వెళ్లాలని మహబూబ్ కళాశాల అధ్యక్షుడు పీఎల్ శ్రీనివాస్ నోటీసులు ఇచ్చారు. ఒప్పందం మేరకు డబ్బు చెల్లించకపోవడంతో వాళ్ల లైసెన్స్ రద్దు చేశామని మంగళవారం ఉదయం కమిటీ సభ్యులతో ఎస్వీఐటీ కళాశాలలోకి వెళ్లి కరస్పాండెంట్‌గా తనను తాను ప్రకటించుకోవడంతో పాటు డైరెక్టర్లు, మిగితా కమిటీని ప్రకటించారు. వెంకట నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి నూతన కార్యవర్గాన్ని ప్రకటించి కేవీకే రావుకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. దీంతో అక్కడికి చేరుకున్న కేవీకే రావు, అప్పటి వరకు కొనసాగుతున్న డైరెక్టర్లు వారితో వాగ్వాదానికి దిగారు. మహబూబ్ కళాశాల, వెంకట నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ స్పాన్సర్స్‌గా 2015లో తాము కళాశాల నిర్వహణ బాధ్యతలు తీసుకున్నామని కేవీకే రావు చెప్పారు. అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పాటు యేటా అడ్మిషన్లు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ తామే చూస్తున్నామన్నారు. అగ్రిమెంట్ చేసుకున్న రిజిస్ట్రార్ డాక్యుమెంట్ ఉండగా, కోర్టులో కేసు నడుస్తుండగా ఎలాంటి హక్కు లేకున్నా అక్రమంగా ప్రవేశించడం నేరమని దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కేవీకే రావు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బతుకమ్మ సంబురాలు

అడ్డగుట్ట: అడ్డగుట్టలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. అడ్డగుట్ట- 3, లోహియానగర్- 2ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసి తీసుకుచ్చారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, స్థానికులు, పిల్లలు బతుకమ్మలు చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, బస్తీవాసులు పాల్గొన్నారు.



లోహియానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న టీచరు, చిన్నారులు, సిబ్బంది



బతుకమ్మ వేడుకల్లో జెక్‌కాలనీ మహిళలు..

టెక్సాస్‌లో..

లాలాపేట: తార్నాకకు చెందిన ఆత్మీయ మహిళా మండలి అధ్యక్షురాలు డా. లక్కరాజు నిర్మల అమెరికాలోని టెక్సాస్ పట్టణంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నా పెద్దా తేడా లేకుండా రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు.



బతుకమ్మ వేడుకల్లో డా. లక్కరాజు నిర్మల

డ్రంకన్ డ్రైవ్‌లో ఏడుగురికి జైలు

సనత్‌నగర్: బేగంపేట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 29 మందిని మంగళవారం కోర్టులో హాజరుపర్చారు. మొదటిసారి పట్టుబడ్డ 22 మందికి రూ.2,100 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అలాగే రెండోసారి పట్టుబడ్డ ఏడుగురికి రూ.3,300 చొప్పున జరిమానాతో పాటు 2 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య తెలిపారు.

యువకుడి అదృశ్యం

చిలకలగూడ: యువకుడు అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సబిత తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన కిశోర్ (24) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 5న అమ్మమ్మ ఇంటికి హనుమకొండ వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. సెల్‌ఫోన్ స్విచ్చాఫ్ వస్తోంది. హనుమకొండతో పాటు పలు ప్రాంతాల్లో ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో తల్లి కవిత మంగళవారం పోలీసులను ఆశ్రయించింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, సెల్‌ఫోన్ కాల్ వివరాలు పరిశీలిస్తున్నామని ఎస్ఐ సబిత తెలిపారు.

లష్కర్ సమస్యలు పరిష్కరించండి

సికింద్రాబాద్: నియోజకవర్గంలో పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పరిస్థితి, విద్యాసంస్థలు, ఆసుపత్రి తదితర భవన నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్, అనిల్ కుమార్ తదితులు పాల్గొన్నారు.

ఇఫ్లూను సందర్శించిన రష్యన్ హౌస్ డైరెక్టర్



ఉస్మానియా యూనివర్సిటీ: ద ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ (ఇఫ్లూ)ను కేరళ రాష్ట్రం త్రివేండ్రంలోని రష్యన్ హౌస్ డైరెక్టర్ డా.రథీష్ సీ. నాయర్ మంగళవారం సందర్శించారు. ఇఫ్లూ ఇన్‌చార్జి వీసీ హరిబండి లక్ష్మితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రష్యాలో పేరొందిన వర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఇఫ్లూ వీసీకి సూచించారు. అనంతరం ఇఫ్లూ రష్యన్ స్టడీస్ విభాగంలో అఫెన్సీ నికితిన్ ఎ జర్నీ బియండ్ త్రీ సీస్ అనే వీడియో ప్రదర్శనను తిలకించారు. తొలి రష్యన్ ఇండియాకు విచ్చేసి 555 ఏళ్లు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రష్యన్ విభాగం విద్యార్థులతో పాటు రిజిస్ట్రార్ ప్రొ.నరసింహ రావు, ఇంటర్నేషనల్ రిలేషన్ డీన్ ప్రొ.అజిత్, ప్రొ.శ్రీవాణి, డా.కున్వర్ కాంత్ పాల్గొన్నారు.

ఓయూలో బాలగోపాల్ వర్ధంతి

ఉస్మానియా యూనివర్సిటీ: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఓయూలో మానవ హక్కుల నేత డా.బాలగోపాల్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన బాలగోపాల్ చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు, పోరాట స్ఫూర్తిని కొనియాడారు. పీడీఎస్‌యూ నాయకులు ఎస్.నాగేశ్వర్ రావు, సుమంత్, కే స్వాతి, రుక్మత్ పాషా, వెంకటేశ్, కాంత్రి, రాము, మహేశ్, భిక్షపతి, మధు, నరేశ్, హరీశ్, శంకర్, బాబు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం తగదు

పద్మారావునగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని బన్సీలాల్‌పేట్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఐ. చిరంజీవి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డాక్టర్ శివకుమార్ లాల్, జీఎల్ రమేశ్, పాండు గౌడ్, మహేశ్, డి. శ్రీనివాస్, కరీమ్, మునీర్, అభిషేక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ గొల్లకొమురయ్య కాలనీ ప్రధాన రహదారిలో మురుగునీటి వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నా విషయాన్ని సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమా ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని పేర్కొన్నారు. అయితే ఇటీవల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఈ ప్రాంతాన్ని సందర్శించగా తాము పనులు చేయించామని ప్రచారం చేసుకోవడం తగదని పేర్కొన్నారు.

ఓయూ ల్యాండ్‌స్కేప్ గార్డెన్ సుందరీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లోని ల్యాండ్ స్కేప్ గార్డెన్‌ను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సుందరీకరిస్తున్నారు. ఇన్‌చార్జి వీసీ దాన కిశోర్ గార్డెన్‌ను సందర్శించి జీహెచ్‌ఎంసీ సిబ్బందితో పూలు, ఇతర మొక్కలతో గార్డెన్‌ను అందంగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే మార్నింగ్ వాకర్స్ కోసం ట్రాక్‌ను నిర్మించారు.



కొనసాగుతున్న పనులు

ఓయూలో విద్యార్థుల దీక్ష



ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ వర్గీకరణ తర్వతే డీఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఓయూలో మంగళవారం విద్యార్థులు నిరాహార దీక్ష చేపట్టారు. ఎంఎస్ఎఫ్–టీజీ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకట్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని దీక్షలో కూర్చున్నారు. అయితే దీక్షకు అనుమతి లేదని ఓయూ పోలీసులు విద్యార్థులను అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు చందు, నాగరాజు, తిరుమలేశ్, జీవన్, దశరథ్, రఘు, కార్తీక్, మణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమర్థులనే ఓయూకు వీసీగా నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: కుల, మతాలకు అతీతంగా సమర్థవంతులైన ప్రొఫెసర్‌ను ఓయూకు వీసీగా నియమించాలని కోరుతూ బహుజన విద్యార్థి సంఘాల నేత వేల్పుల కుమార్ సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరిట కొందరు వీసీలు కావాలని పైరవీలు చేయించారని వారిని పక్కన పెట్టి ఓయూ అభివృద్ధికి పనిచేసే ప్రొఫెసర్‌నే నియమించాలని కోరినట్లు వివరించిన్నట్లు తెలిపారు. సామాజిక అవగాహనలేని వారిని వీసీలుగా నియమించవద్దని వినతి పత్రంలో కోరినట్లు సంజయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్, భాస్కర్, యుగంధర్, రాజు పాల్గొన్నారు.